PRGI-REG:TGBIL/26/A5034

తెలంగాణ జర్నలిస్టు

తెలుగు దినపత్రిక
నిజమే మా ఆయుధం

ప్రత్యేక సమాచారం

TELANGANA JOURNALIST PRATHYEKA SAMACHARAM TELUGU DAILY PAPER

విలేకరులు కావలెను
మండల రిపోర్టర్లు
నియోజకవర్గం రిపోర్టర్లు
జిల్లా స్టాప్ రిపోర్టర్లు
కావలెను సంప్రదించండి
73868 76834

ప్రచురణ : మంచిర్యాల , శుక్రవారం , 17-07-2026 , ఎడిటర్ : కలువల శ్రీనివాస్ , సంపుటి 01, సంచిక 32, పేజీలు 4, వెల 2రూ
PUBLISHED FROM MANCHERIAL, FRIDAY, 17-07-2026 EDITOR : KALAVALA SRINIVAS, VOLUME : 01 ISSUE :32, PAGES 4 PRICE 2.00



కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ కూలింది

కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేశారు.. మంత్రి ఉత్తమ్ ధ్వజం

కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం, జులై 16 కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (వీఅఅఅర్‌వతీ ఖ్ఝఎ ఖబఝితీ =వససఎ) తెలిపారు. కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ఈరోజు (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం తెలంగాణకు ఎంత నష్టం చేసిందో స్పష్టంగా కనపడుతోందని అన్నారు.సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను తప్పకుండా పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిస్తామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సీతారామసాగర్‌కు కనీసం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సీతారామసాగర్ బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని అన్నారు. కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు వచ్చాయో చూశామని చెప్పారు. మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని విమర్శించారు. డీపీఆర్‌లో ఉన్న ఫౌండేషన్‌ను మార్చి మరో పద్ధతిలో నిర్మించారని తెలిపారు నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారు..సుందిళ్ల ప్రతిపాదిత స్థలంలో కాకుండా మరో చోట నిర్మించారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. రైతుల నుంచి తాము వరి కోనుగోళ్లు చేసి నేరుగా అకౌంట్‌లో డబ్బులు వేశామని వెల్లడించారు. మూడు బ్యారేజీలు టెస్ట్ నడుస్తోందని.. లాజికల్‌గా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారని అన్నారు. కేసీఆర్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్ట్ కూడా సరిగా ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇరిగేషన్

పూరీ జగన్నాథుడి రథయాత్రలో అపశ్రుతి...
ఒకరి మృతి



పూరీ జగన్నాథ రథయాత్రలో బారికేడ్ కూలిపోయి ఒకరిపై ఒకరు పడిపోయిన భక్తులు

ఊపిరాడక ఒక భక్తుడు మరణించినట్లు సమాచారం

భారీ రద్దీ, వర్షం కారణంగా పలువురికి గాయాలు

దాదాపు 200 మంది అస్వస్థతతో ఆసుపత్రిలో చేరినట్లు వార్తలు

మరణాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించని అధికారులు

ఒడిశాలోని పూరీలో గురువారం జరిగిన జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. భారీగా తరలివచ్చిన భక్తుల రద్దీ కారణంగా ఏర్పడిన తొక్కిసలాట లాంటి పరిస్థితుల్లో ఊపిరాడక ఒకరు మరణించినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, పూరీలోని మారిచికుండ్ కూడలి వద్ద ఈ దుర్ఘటన జరిగింది. భక్తులను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన తాళ్ల బారికేడ్ కూలిపోవడం లేదా కొందరు భక్తులు పట్టుతప్పి కింద పడిపోవడంతో ఒకరిపై ఒకరు పడిపోయారు. సుమారు 40 నుంచి 50 మంది ఒకేచోట పడిపోవడంతో పలువురు గాయపడ్డారు. వారిలో

గుడ్డు ధర ఆల్ టైమ్ రికార్డ్.. కారణాలివే!



తూర్పుగోదావరి జిల్లాలో రికార్డు స్థాయికి చేరిన కోడిగుడ్డు ధర

ఫామ్ వద్దే రూ. 6.95.. మార్కెట్‌లో రూ. 8.50 పైనే విక్రయం

ఎండల తీవ్రతకు 20 లక్షలకు పైగా కోళ్లు మృతి చెందడమే ప్రధాన కారణం

విపరీతంగా పెరిగిన దాణా ధరలతో రైతులు, వినియోగదారుల ఆందోళన

గతేడాదితో పోలిస్తే దాదాపు రెండు రూపాయలు పెరిగిన గుడ్డు ధర

తెలంగాణ నుంచి కర్ణాటకకు రేషన్ బియ్యం స్మగ్లింగ్.. ఐదుగురి అరెస్ట్



తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ముఠా గుట్ట రట్టు చేశారు గచ్చిబౌలి పోలీసులు. ఈ ముఠాకు చెందిన ఐదుగురు వ్యక్తులను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు.

ఓట్లు వేయలేదనే కక్షతోనే సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేశారు: బీఆర్ఎస్‌పై పొంగులేటి ఫైర్



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఆదరించలేదని బీఆర్ఎస్ కక్షగట్టిందన్న పొంగులేటి

సీతారామ ప్రాజెక్టుకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపాటు

అబద్ధాలు చెబుతూ కాలం గడుపుతున్నారని ఆగ్రహం

మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?..
కేంద్రానికి కాంగ్రెస్ కీలక విజ్ఞప్తి



ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే లేఖ

డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశానికి డిమాండ్

సవరించిన బిల్లులపై ముందస్తు చర్చకు విజ్ఞప్తి

ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందని బిల్లు

పార్టీలకు అధ్యయనం చేసేందుకు సమయం ఇవ్వాలని విన్నపం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని

తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం
PRGI-REG:TGBIL/26/A5034
తెలుగు దినపత్రిక నిజమే మా ఆయుధం
TELANGANA JOURNALIST PRATHYEKA SAMACHARAM TELUGU DAILY PAPER

కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేశారు.. మంత్రి ఉత్తమ్ ధ్వజం

కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం, జులై 16 కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (వీఅఅఅర్‌వతీ ఖ్ఘుఎ ఖబఝుతీ =వససఎ) తెలిపారు. కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ఈరోజు (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం తెలంగాణకు ఎంత నష్టం చేసిందో స్పష్టంగా కనపడుతోందని అన్నారు.సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను తప్పకుండా పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిస్తామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సీతారామసాగర్‌కు కనీసం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సీతారామసాగర్ బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని అన్నారు. కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు వచ్చాయో చూశామని చెప్పారు. మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని విమర్శించారు. డీపీఆర్‌లో ఉన్న ఫౌండేషన్‌ను మార్చి మరో పద్ధతిలో నిర్మించారని తెలిపారు నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారు..సుందిళ్ల ప్రతిపాదిత స్థలంలో కాకుండా మరో చోట నిర్మించారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. రైతుల నుంచి తాము వరి కోనుగోళ్లు చేసి నేరుగా అకౌంట్‌లో డబ్బులు వేశామని వెల్లడించారు. మూడు బ్యారేజీలు టెస్ట్ నడుస్తోందని.. లాజికల్‌గా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారని అన్నారు. కేసీఆర్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్ట్ కూడా సరిగా ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్‌దే అని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఉద్ఘాటించారు. రాష్ట్రపాలన మొత్తం ఈ జిల్లా నుంచే కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ నుంచి కర్ణాటకకు రేషన్ బియ్యం స్మగ్లింగ్.. ఐదుగురి అరెస్ట్

హైదరాబాద్, జులై 16: తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ముఠా గుట్ట రట్టు చేశారు గచ్చిబౌలి పోలీసులు. ఈ ముఠాకు చెందిన ఐదుగురు వ్యక్తులను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వారి నుంచి 220 టన్నుల రేషన్ బియ్యం, 40 బ్యాగుల గోధుమలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.4 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ బియ్యం, గోధుమలు తరలిస్తున్న 4 లారీలు, 4 టాటా ఏస్ వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు.నిందితులపై కంట్రోల్ యాక్ట్ – 2016 కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. గౌలిదొడ్డి నుంచి కర్ణాటకకు ఈ రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నామని పేర్కొన్నారు. నిందితులను విచారిస్తున్నామని పేర్కొన్నారు. వారి నుంచి వివరాలు రాబడుతున్నట్లు చెప్పారు. సివిల్ సప్లయ్స్ విజిలెన్స్ విభాగంలోని అధికారులతోపాటు గచ్చిబౌలి పోలీసులు సంయుక్తంగా ఈ దాడి నిర్వహించారు.

ప్రసవ సేవలపై తీవ్ర ఆరోపణలు.

- కొత్తగూడెం మాతా శిశు కేంద్రంలో కలకలం



కొత్తగూడెం, జూలై 16, సింగరేణి ప్రతినిధి, తెలంగాణ జర్నలిస్ట్ ప్రత్యేక సమాచారం : కొత్తగూడెం ప్రభుత్వ మాతా శిశు కేంద్రంలో ప్రసవ సేవల నిర్వహణపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చిన ఓ గర్భిణిని వైద్య సిబ్బంది సకాలంలో పట్టించుకోలేదని అక్కడ ఉన్న గర్భిణులు, వారి బంధువులు ఆరోపించారు.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, ప్రసవ వేదనను భరించలేక మహిళ బెడ్ పక్కనే నిల్చున్న సమయంలోనే ప్రసవం జరిగింది. ఈ క్రమంలో నవజాత శిశువు కింద పడటంతో గాయాలయ్యాయని, తల్లికి అధిక రక్తస్రావం జరిగిందని తెలిపారు.ఈ ఘటనను చూసిన వార్డులోని ఇతర గర్భిణులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో స్పందించి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.

అయితే ఈ ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం లేదా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.ఆరోపణలపై అధికారిక విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.ఈ ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించి, నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితుల కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.

పూరీ జగన్నాథుడి రథయాత్రలో అపశ్రుతి... ఒకరి మృతి

పూరీ జగన్నాథ రథయాత్రలో బారికేడ్ కూలిపోయి ఒకరిపై ఒకరు పడిపోయిన భక్తులు ఊపిరాడక ఒక భక్తుడు మరణించినట్లు సమాచారంభారీ రద్దీ, వర్షం కారణంగా పలువురికి గాయాలు దాదాపు 200 మంది అస్వస్థతతో ఆసుపత్రిలో చేరినట్లు వార్తలుమరణాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించని అధికారులుఒడిశాలోని పూరీలో గురువారం జరిగిన జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. భారీగా తరలివచ్చిన భక్తుల రద్దీ కారణంగా ఏర్పడిన తొక్కిసలాట లాంటి పరిస్థితుల్లో ఊపిరాడక ఒకరు మరణించినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, పూరీలోని మారిచికుండ్ కూడలి వద్ద ఈ దుర్ఘటన జరిగింది. భక్తులను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన తాళ్ల బారికేడ్ కూలిపోవడం లేదా కొందరు భక్తులు పట్టుతప్పి కింద పడిపోవడంతో ఒకరిపై ఒకరు పడిపోయారు. సుమారు 40 నుంచి 50 మంది ఒకేచోట పడిపోవడంతో పలువురు గాయపడ్డారు. వారిలో నలుగురైదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వెంటనే స్పందించి సుమారు 20 మందిని రక్షించి అంబులెన్స్‌లలో ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ ఒక వృద్ధుడు మరణించినట్లు తెలిసిందని వారు పేర్కొన్నారు.భారీ జనసందోహం, కుండపోత వర్షం కారణంగా ఊపిరాడక, ఇతర గాయాలతో సుమారు 200 మంది భక్తులు పూరీలోని ఆసుపత్రులలో, తాత్కాలిక వైద్య శిబిరాల్లో చేరినట్లు సమాచారం. లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. అంతకుముందు, గురువారం ఉదయం షెడ్యూల్ కంటే ముందుగానే పహండీ బిజే క్రతువుతో రథయాత్ర ప్రారంభమైంది. అయితే, ఊరేగింపు పూర్తికావడానికి మాత్రం రెండు గంటలకు పైగా ఆలస్యమైంది.

మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?.. కేంద్రానికి కాంగ్రెస్ కీలక విజ్ఞప్తి

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే లేఖలో కోరారు. బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళల రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయడంతో పాటు, లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచడం, 1976 తర్వాత తొలిసారి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు అవకాశం కల్పించనున్నారు.

జాతీయ బాక్సింగ్ కోచ్ గా మంథని సందీప్



జూలైబి16 నస్పూర్ మండలం రిపోర్టర్ కర్నె ప్రదీప్ తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం: శ్రీరాంపూర్ ప్రాంతంలోని కృష్ణా కాలనీ చెందిన మంథని విజయబి పోచం దంపతుల కుమారుడు మంథని సందీప్ పంజాబ్ లోని పటియాలలో నిర్వహించిన అఖిలభారత ఎన్ ఎస్‌బి ఎన్ ఐ ఎస్ బాక్సింగ్ కోచింగ్ క్యాంపుకు ఎంపికై శిక్షణను విజయవంతంగా పూర్తి చేశాడు. కోచ్ సర్టిఫికేట్ ను మంచి గ్రేడ్ తో సాధించి స్వస్థలానికి చేరుకున్న సందీప్ కు కోచ్ జగ సాయి, మంచిర్యాల జిల్లా బాక్సింగ్ సంఘం సభ్యులు, సీనియర్ క్రీడాకారులు అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బాక్సింగ్ అసోసియేషన్ తరపున ఎల్లప్పుడు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు యుగేందర్ సాయి, నరేష్, సాగర్, తిరుపతి పాల్గొన్నారు.

ఓట్లు వేయలేదనే కక్షతోనే సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేశారు: బీఆర్ఎస్‌పై పొంగులేటి ఫైర్

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎప్పుడూ సరిగా ఆదరించడం లేదనే కక్షతోనే... ఆ జిల్లాకు అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్టుతో పాటు పలు నీటి పారుదల ప్రాజెక్టులను గత పాలకులు గాలికి వదిలేశారని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి ఈరోజు ఆయన ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు.గత ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్‌కు ఓట్లు వేయలేదనే కోపంతో... గిరిజనులు అధికంగా ఉండే కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు లైఫ్ లైన్ లాంటి సీతారామ ప్రాజెక్ట్‌కు గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని పొంగులేటి ఆరోపించారు. ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన బీఆర్ఎస్ పెద్దలు కడుపులో విషం పెట్టుకుని, అబద్ధాలు ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో ప్రజల కష్టాలను గుర్తించని నాటి నాయకులు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చూసి జ్ఞానం తెచ్చుకోవాలని హితవు పలికారు.'గత ప్రభుత్వం కట్టిందని మేము ఏ ప్రాజెక్ట్‌ను వదిలేయం. ఎటువంటి భేషజాలకు, పట్టుదలకు పోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. సీతారామతో పాటు కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కూడా పునరుద్ధరించే తపనతో పనిచేస్తున్నాం" అని మంత్రి స్పష్టం చేశారు. దివంగత రాజశేఖర రెడ్డి హయాంలో ప్రాజెక్ట్‌లకు మహర్దశ పట్టినట్లే, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దశలవారీగా నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.గత పాలకులు ఉన్న నిధులన్నీ కొల్లగొట్టినా... కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేస్తూ ఒకవైపు సంక్షేమ పథకాలను, మరోవైపు ప్రాజెక్టులను నడిపిస్తోందని పొంగులేటి వివరించారు. గతంలో ఈ సీతారామ ప్రాజెక్ట్‌కు కేవలం రూ. 115 కోట్లు మాత్రమే ఖర్చు చేసి వదిలేశారని... కానీ ఇప్పుడు తమ ప్రభుత్వం నిధులిచ్చి, 1,480 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి ఖమ్మం, వైరా, సత్తుపల్లి తదితర ప్రాంతాల తాగునీటి అవసరాలను తీరుస్తోందని చెప్పారు. దీని ద్వారా ప్రస్తుతం 1.25 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తూ కరవు నుంచి రైతులను కాపాడుతున్నామని, అవసరమైతే అదనంగా కూడా నీటిని విడుదల చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం గట్టిగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

సీతమ్మసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రులు

మణుగూరు, జులై 16, సింగరేణి ప్రతినిధి, తెలంగాణ జర్నలిస్ట్ ప్రత్యేక సమాచారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులను రాష్ట్ర మంత్రులు గురువారం అశ్వాపురం మండలంలో పరిశీలించారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, కాలువల నిర్మాణం, భూసేకరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ సీతమ్మసాగర్ ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రాజెక్టుకు సంబంధించిన పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సీతారామ ప్రాజెక్టు పనులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, కమిషన్ల రాజకీయాలకు నిదర్శనమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. రాజీవ్ సాగర్ ప్రాజెక్టును కమిషన్ల కోసమే రీ-డిజైన్ చేశారని ఆయన ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టుపై నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణంలో పారదర్శకత పాటించలేదని, ప్రజాధనం వృథా అయ్యేలా వ్యవహరించిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. అలాగే సీతారామ ప్రాజెక్టును పూర్తి సామర్థ్యంతో అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు పూర్తి వాస్తవాలు తెలియజేయడానికే ఈ ప్రెస్‌మీట్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



గుడ్డు ధర ఆల్ టైమ్ రికార్డ్.. కారణాలివే!

నిత్యావసరాల ధరలతో సతమతమవుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మరో షాక్ తగిలింది. మాంసాహారానికి చౌకైన ప్రత్యామ్నాయంగా భావించే కోడిగుడ్డు ధర చరిత్రలో ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరింది. తూర్పుగోదావరి జిల్లాలోని ఫామ్‌గేట్ వద్దే గుడ్డు ధర రూ. 6.95 పలకడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో బహిరంగ మార్కెట్‌లో ఒక్కో గుడ్డును రూ. 8.50కు పైగా అమ్ముతున్నారు. ఈ రేట్లు చూసి వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు.ఏపీలో కోడిగుడ్ల ఉత్పత్తికి తూర్పుగోదావరి జిల్లా కేంద్రంగా ఉంది. ఇక్కడి నుంచి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకే కాకుండా పొరుగు రాష్ట్రాలకు, విదేశాలకు సైతం గుడ్లు ఎగుమతి అవుతుంటాయి. సాధారణంగా ఇక్కడ 1.3 కోట్ల కోళ్లు ఉండగా, రోజుకు కోటి వరకు గుడ్ల ఉత్పత్తి జరుగుతుంది. అయితే, ఈ ఏడాది రికార్డు స్థాయిలో నమోదైన ఎండల తీవ్రత కోళ్ల పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపింది. వేడిని తట్టుకోలేక అధికారిక లెక్కల ప్రకారం 16.35 లక్షల కోళ్లు మృతి చెందగా, అనధికారికంగా ఈ సంఖ్య 20 లక్షలకు పైనే ఉంటుందని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు, బతికి ఉన్న కోళ్లు కూడా వేసవి ప్రభావంతో గుడ్ల ఉత్పత్తిని తగ్గించాయి. దీంతో మార్కెట్‌లో తీవ్రమైన గుడ్ల కొరత ఏర్పడింది.గతేడాది ఇదే సమయానికి ఫామ్‌గేట్ వద్ద గుడ్డు ధర రూ. 4.94గా ఉండగా, ఇప్పుడు ఏకంగా రూ. 6.95కి చేరడం గమనార్హం. ఉత్పత్తి తగ్గడం ఒక కారణమైతే, విపరీతంగా పెరిగిన దాణా ధరలు మరో ప్రధాన కారణమని రైతులు చెబుతున్నారు. టన్ను సోయా ధర రూ. 40 వేల నుంచి రూ. 65 వేలకు, నూనె తీసిన తవుడు ధర రూ. 12 వేల నుంచి రూ. 22 వేలకు పెరిగిందని, మొక్కజొన్న ధరలు కూడా పెరగడంతో నిర్వహణ భారం మోయలేనిదిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు పెరిగిన పెట్టుబడితో రైతులు, మరోవైపు ఆకాశాన్నంటిన ధరలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు గుడ్డు, ఇటు కిలో రూ. 300 దాటిన చికెన్ ధరలతో సామాన్యుడికి ఏం కొనాలో, ఏం తినాలో పాలుపోని పరిస్థితి నెలకొంది.

మంచిరామి ఎంఫీపీఎస్ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ



తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం, జూలై -16 పెద్దపల్లి ప్రతినిధి :సుల్తానాబాద్ మండలంలోమంచిరామి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎం పి పి ఎస్ లో బెస్ట్ రన్నర్స్ సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించి, ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు .బెస్ట్ రన్నర్స్ సంస్థ అందించిన సహకారాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రాజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం
PRGI-REG:TGBIL/26/A5034
తెలుగు దినపత్రిక నిజమే మా ఆయుధం
TELANGANA JOURNALIST PRATHYEKA SAMACHARAM TELUGU DAILY PAPER

క్రిడాయ్ జాతీయ అధ్యక్షులు గుమ్మి రాంరెడ్డిని మర్యాదగా కలిసిన వి.మధుసూదన్ రెడ్డి

– తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం దినపత్రిక...

మంచిర్యాల న్యూస్,తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం డైలీ పేపర్,జులై-16:కాన్ఫిడిరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా-క్రిడాయ్ అనేది ఒక జాతీయ నిర్మాణ రంగ సంస్థ.కాగా క్రీడాయి తెలంగాణ మాజీ ఉపాధ్యక్షులు వి మధుసూదన్ రెడ్డి గురువారం క్రీడాయి జాతీయ అధ్యక్షులుగా ఎన్నిక కాబడి 2027 ఏప్రిల్ లో పదవిని స్వీకరించబోతున్న ప్రస్తుత క్రెడాయ్ జాతీయ ప్రెసిడెంట్ ఎలెక్ట్ గా కొనసాగ పడుతున్న గుమ్మి రామ్ రెడ్డిని హైదరాబాదులో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.అయితే దేశ,రాష్ట్రంలో నిర్మాణ రంగం యొక్క స్థితిగతుల గురించి చర్చించారు.మనదేశంలో వ్యవసాయం తర్వాత అతిపెద్ద రంగంగా నిర్మాణరంగం వ్యాపించబడి ఉన్నది ఈ నిర్మాణ రంగం ద్వారా దేశంలో కొన్ని కోట్ల ప్రజలు తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినటువంటి సంస్థ అని,రాష్ట్రానికి సంబంధించి నిర్మాణరంగం ప్రస్తుతం అనుకున్నంత ఆశాజనకంగా లేకపోయినా రాబోయే రెండు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ముఖ్యమంత్రి కలల స్వప్నం ఫ్యూచర్ సిటీ శరవేగంగా ప్రభుత్వ,ప్రైవేటు రంగానికి సంబంధించిన బహుళ అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న బుల్లెట్ ట్రైన్ లాంటి ముఖ్యమైన ప్రాజెక్టు కూడా ఈ ఫ్యూచర్స్ వీటి ద్వారా కొనసాగేలా నిర్మాణాలు చేపడుతున్నారని దక్షిణాదిలో హైదరాబాదు నగరం దేశంలోనే ఒక మోడల్ సిటీగా రూపొందిబోతుందని ఆ సమావేశంలో చర్చించారు.రాబోయే రోజులలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ నిర్మాణరంగము వృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.



ఈ నేల-18న లోక్ అదాలత్-కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

– మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.వీరయ్య

– తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం డైలీ పేపర్....

మంచిర్యాల న్యూస్,తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం దినపత్రిక,జులై-16:రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశానుసారం రాజీ మార్గమే రాజ మార్గం అని తెలుపుతూ రాష్ట్రవ్యాప్తంగా జూలై-18న ప్రత్యేక లోక్ అదాలత్ లను నిర్వహిస్తున్నారు.ఆ సందర్భంగా మంచిర్యాల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు-జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.వీరయ్య గురువారం మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా ఉన్న బెల్లంపల్లి,చెన్నూరు,లక్షెట్టిపేట న్యాయస్థానాలలో ఆరోజు సంబంధిత లోక్ అదాలత్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎన్ఐ యాక్ట్,ఇతర కోర్టు కేసులను కూడా పరిష్కరించుకోవాలని సూచించారు.కాగా ఆ న్యాయస్థానాలలో పెండింగ్లో ఉన్న కేసులను కక్షిదారులు పరిష్కరించుకోవాలని లోక్ అదాలత్ అందిస్తున్న మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఇంకా ఏమైనా సమస్యలు,సందేహాలు ఉంటే కోర్టు దృష్టికి తీసుకురావాలని కోర్టు న్యాయ సేవా సంస్థను సంప్రదిస్తే తగిన విధంగా సహాయం అందిస్తామని తెలిపారు.



రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

– ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీగా భూముల సర్వే

– రైతులు రీ-సర్వే సమయంలో అందుబాటులో ఉంటూ పూర్తి సహకారం అందించాలి

తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం జూలై-16 పెద్దపల్లి ప్రతినిధి : భూ భారతి కింద చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతెలిపారు. గురువారం పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభ లో భూభారతి -- రీ-సర్వే అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి పోర్టల్ ద్వారా ఇప్పటికే అనేక భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. భూముల విస్తీర్ణంలో తేడాలు, ఇతర భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం రీ-సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో చివరిసారిగా 1937లో భూ సర్వే జరిగిందని, ప్రస్తుతం ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సమగ్ర రీ-సర్వే నిర్వహించాలని ఆదేశించిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 190 రెవెన్యూ గ్రామాలు ఉండగా, మొదటి దశలో 70 గ్రామాలను రీ-సర్వే కోసం ఎంపిక చేసినట్లు , అందులో సబ్బితం గ్రామం కూడా ఒకటని పేర్కొన్నారు. రీ-సర్వేలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, అనంతరం ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులు, వ్యవసాయ భూములను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేస్తామని తెలిపారు. సర్వే ప్రక్రియను ఆధునిక యంత్రాల సహాయంతో పూర్తి స్థాయిలో నిర్వహిస్తామని వెల్లడించారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి ప్రజలకు 21 రోజుల గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వే ద్వారా 99 శాతం సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. గ్రామాల్లో రీ-సర్వే జరుగుతున్న సమయంలో ప్రజలు అందుబాటులో ఉంటూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. రోజుకు సుమారు 40 నుంచి 50 ఎకరాల వరకు సర్వే నిర్వహిస్తామని, ఏ భూములను సర్వే చేయనున్నారనే సమాచారాన్ని ముందుగానే అందిస్తామని, సంబంధిత రైతులు నిర్దేశిత సమయంలో తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు.

రీ-సర్వే ద్వారా రూపొందించే భూ వివరాలు రాబోయే 60 నుంచి 70 సంవత్సరాల వరకు ఉపయోగపడేలా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భూధార్ కార్డుల జారీకి ఈ రీ-సర్వే కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజయ్య, సర్పంచ్ నూనె సరోజన, సర్వేయర్ లు,రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్కేపి సిహెచ్పీలో పెద్దరావి వృక్షం నేల కూలడంతో మరో స్థలంలో నాటారు

– తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం డైలీ పేపర్...

రామకృష్ణాపూర్ న్యూస్,తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం దినపత్రిక,జులై-16:రామకృష్ణాపూర్ లో గల సింగరేణి సిహెచ్పిలోని హనుమాన్ టెంపుల్ ముందు 40 సంవత్సరాల వయస్సు గల పెద్ద రావి వృక్షం నేలకొరిగిందీ.ఆ విషయం మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణకు తెలియగానే ఆ వృక్షాన్ని బతికించాలని తక్షణమే మరొకచోట పెట్టి అంతటి వృక్షాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.దాంతో ఆ చెట్టును దేవాలయం దగ్గర సమీపంలోని సి హెచ్ పి మైదానంలో గురువారం నాటారు.ఆ కార్యక్రమంలో ఎస్ఈ చంద్రమౌళి,ఫారెస్ట్ అధికారులు నవీన్,ఏఐటీయూసీ యూనియన్ పిట్ సెక్రటరీ హరి రామకృష్ణ,ఫోర్ మెన్ శ్రీనివాస్,కమిటీ సభ్యులు సిరాజుద్దీన్,సీతారామారావు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా ఎదగాలి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం, జులై 16 పెద్దపల్లి ప్రతినిధి : మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలి ప్రభుత్వం శిక్షణ, రుణాలు అందిస్తుంది.. విజయవంతం చేయాల్సిన బాధ్యత లబ్ధిదారులదే స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధిశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ స్వయం ఉపాధి శిక్షణలో తొలి బ్యాచ్‌లో 1,200 మంది శిక్షణ పొందడం అభినందనీయమని తెలిపారు.తొలి బ్యాచ్ సాధించిన విజయాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలిచి స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.మహిళలు తమ ప్రతిభను, నైపుణ్యాలను పరిమితం చేసుకోకుండా సృజనాత్మకంగా ఆలోచిస్తూ కొత్త అవకాశాలను అన్వేషించాలని సూచించారు. సంప్రదాయ కోర్సులకే పరిమితం కాకుండా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని తెలిపారు.మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యాపారాలు ప్రారంభించాలని, ఇద్దరు లేదాముగ్గురు కలిసి చిన్న తరహా యూనిట్లను ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ కోసం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), వీ-హబ్‌తో అవసరమైన అనుసంధానాలు ఏర్పాటు చేయాలనిఅధికారులను ఆదేశించారు. టామ్‌కామ్ ద్వారా విదేశాల్లో కూడా ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా జర్మనీ, జపాన్ దేశాల్లో నర్సులకు అధిక డిమాండ్ ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారికి అవసరమైన శిక్షణ అందిస్తామని వెల్లడించారు.ప్రభుత్వం తరఫున శిక్షణ, తక్కువ వడ్డీపై రుణాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తామని, అయితే వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత లబ్ధిదారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. యూనిట్‌పై పూర్తి యాజమాన్య భావనతో పనిచేస్తేనే విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగగలరని అన్నారు.స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేలా అవసరమైన నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక సహాయం, ఇతర మద్దతును జిల్లా యంత్రాంగం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజీఎం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యు బి ఐ)ట్రాజ్ఎల్.డి.ఎం. ప్రవీణ్ కుమార్, ఏపీ డి.రవీందర్,డి.పి.ఎం.రమణ, ఆర్.శెట్టి.డైరెక్టర్ వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు, యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ప్రతినిధులు, శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు ,పాల్గొన్నారు.



దేవునిగూడెంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో పీఎస్ నంబర్-142 కంప్లీషన్

తెలంగాణ జర్నలిస్ట్ ప్రత్యేక సమాచారం జూలై 16, ఖానాపూర్ ఆర్సి: దస్తురాబాద్ మండలం దేవునిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా పీఎస్ నంబర్--142 పరిధిలో కంప్లీషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎండపెల్లి గంగన్న మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో ముఖ్యమని అన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ యాదవరావు, సూపర్‌వైజర్ సంతోష్, బీఎల్ఓ రజిత, గ్రామ కార్యదర్శి వంశీ, బీఎల్ఏలు రాజేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొని ఓటరు వివరాల పరిశీలన, ఫారాల ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా ముగిసింది.



తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం
PRGI-REG:TGBIL/26/A5034
తెలుగు దినపత్రిక
నిజమే మా ఆయుధం
TELANGANA JOURNALIST PRATHYEKA SAMACHARAM TELUGU DAILY PAPER

నాగేపల్లిలో విజయవంతంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం.

తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం, జూలై -16 పెద్దపల్లి ప్రతినిధి : మంథని మండలంలోని నాగేపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో, గొల్లపల్లి రాయమల్లు తన సతీమణి కీర్తిశేషులు రమాదేవి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది.శిబిరానికి ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి సంబంధిత అన్ని వ్యాధులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. శస్త్రచికిత్స అవసరమైన రోగులను గుర్తించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రోగులకు ఉచిత రవాణా, భోజనం, మందులు, లెన్స్‌లు, అవసరమైన అన్ని వైద్య సేవలను కూడా ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షురాలు డాక్టర్ శరణ్య యాదవ్, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో మొత్తం 70 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 30 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించి, వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు.ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, తమ ప్రియమైన వారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం వారికి అందించే గొప్ప నివాళి అని అన్నారు. గొల్లపల్లి రాయమల్లు తన సతీమణి రమాదేవి పేరుతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ చైర్మన్ మేకల మారుతి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ ఎల్లా రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి కొమురయ్య, సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, ఉప సర్పంచ్ యసం సతీష్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు తీగల సదయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వేగోళపు సంతోష్, యూత్ ఉపాధ్యక్షుడు నాడెం శ్రీనివాస్, మెంబర్ భద్రపు శ్రీనివాస్, మైలారం అనిల్, పందుల సోము, రామిని గోపాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేగోళపు రాయమల్లు, మంతిని వెంకన్న, మంతిని లచ్చన్న, నల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గ్రామ ప్రజలు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ప్రతినిధులు, రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్య బృందం, గొల్లపల్లి రాయమల్లు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



సింగరేణికి గనులు రాకపోవడానికి బీజేపీ కారణం

- 12వ వేజ్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలి
- ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.

గోదావరిఖని, జులై 16, సింగరేణి ప్రతినిధి, తెలంగాణ జర్నలిస్ట్ ప్రత్యేక సమాచారం : సింగరేణికి కొత్త గనులు రాకపోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కారణమని గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆరోపించారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా ఓసిపి-5 లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ తాడిచర్ల 2 బొగ్గు బ్లాక్ కోసం తొలి ఉద్యమాన్ని ఏఐటియుసి చేపట్టిందని, 2012లో అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి సేవ్ సింగరేణి పేరుతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆ బ్లాక్ ను సింగరేణికి కేటాయించేందుకు కృషి చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కొత్త బొగ్గు బ్లాకులు కేటాయించకుండా ప్రైవేటు సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి నష్టపోతోందని ఆయన విమర్శించారు. సింగరేణిలో రాష్ట్రానికి 51%, కేంద్రానికి 49% వాటా ఉన్నప్పటికీ సంస్థను నిర్వీర్యం చేసే విధానాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని ఆరోపించారు.తెలంగాణలో ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను వేలంతో సంబంధం లేకుండా సింగరేణికే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులు బాయి బాట, భరోసా యాత్ర పేరుతో సింగరేణిలో యాత్రలు చేయడం వల్ల కార్మికులకు ఒరిగేదేమీ లేదన్నారు. 2015లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎండిఆర్ చట్టంవల్లే సింగరేణికి బొగ్గు బ్లాకులు రావడం లేదని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం గుర్తించిన నాలుగు బొగ్గు బ్లాకులను బీజేపీకి, బొగ్గు గనుల శాఖ మంత్రికి



చిత్తశుద్ధి ఉంటే వేలంలో ఉన్న వాటిని తొలగించి తాడిచర్ల బ్లాక్-2 ను ఎలా అలాట్ చేశారో అదే విధంగా ఈ నాలుగు గనులను కూడా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో 31 డిమాండ్లతో యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వగా ఇప్పటి వరకు రెండు విడతల చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. సమ్మె నోటీసులో ప్రధానడిమాండ్లు ఐన కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, 12వ వేతన సంఘం వెంటనే ఏర్పాటు చేయాలని, 4 లేబర్ కోడ్ల రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిల విడుదల చేయాలని, కార్మికుల నుండి రికవరీ చేసిన ఆదాయపన్ను రీయింబర్స్మెంట్,
మారు పేర్ల సమస్య పరిష్కారం, మెడికల్ బోర్డు కొనసాగింపు, సొంతింటి పథకం అమలు పై డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆగస్టు నెలలో ఇతర కార్మిక సంఘాలతో కలిసి సమ్మె చేపడతామని ఆయన హెచ్చరించారు.అదేవిధంగా రాజకీయాలకతీతంగా అందరం కలిసి సింగరేణిని పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల కోసం, సంస్థ పరిరక్షణ కోసం ఏఐటియుసి ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం ఆయన చేశారు. ఈ సమావేశానికి ఏఐటియుసి ఓసిపి-5 ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ అధ్యక్షత వహించారు.ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను లు మాట్లాడగా నాయకులు మాదన మహేష్, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, ఎడవెల్లి రాజిరెడ్డి, సదయ్య, ఉదయభాను, రవిందర్, నర్మద, అంజన్న, మడ్డి కిరణ్, పాపన్న, పరుశురాం, శ్రీనివాస్, సురేష్, పర్లపెల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాపై అటవీ శాఖ దాడి

ఇందన్‌పల్లి అటవీ పరిధిలో ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు

తెలంగాణ జర్నలిస్టు ప్రత్యేక సమాచారం జూలై 16, ఖానాపూర్ ఆర్సి: జన్నారం, ఇందన్‌పల్లి అటవీ రేంజ్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఇందన్‌పల్లి సెక్షన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఈ ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం వాహనాన్ని అటవీ శాఖ ఆధీనంలోకి తీసుకుని, సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా అటవీ రేంజ్ అధికారి జి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అక్రమ ఇసుక తవ్వకం, రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుకను ప్రభుత్వం అనుమతించిన ఇసుక రీచ్‌ల నుంచే తీసుకోవాలని సూచించారు. కొందరు వ్యక్తులు స్వలాభం కోసం అటవీ ప్రాంతాలు, ఎకో సెన్సిటివ్ జోన్‌ల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తూ అటవీ శాఖపై ప్రజల్లో అపోహలు కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక భూగర్భ జలాల పరిరక్షణకు ఎంతో అవసరమని, సహజ వనరుల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అక్రమ ఇసుక రవాణాపై అటవీ శాఖ తనిఖీలు మరింత ముమ్మరం చేస్తుందని హెచ్చరించారు.ఈ దాడిలో అటవీ సిబ్బంది శేషారామ్, హన్మంతరావు (ఎఫ్ఎస్‌వోలు), శ్రీనివాస్, తన్వీర్ (ఎఫ్‌బీవోలు)తో పాటు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు



సింగరేణి లో మెడికల్ బోర్డ్ హెచ్ఎంఎస్,తెలంగాణ రక్షణ సేన సాధించిన ఘన విజయం

సింగరేణి ప్రతినిధి, జులై 16, తెలంగాణ జర్నలిస్ట్ ప్రత్యేక సమాచారం : సింగరేణి మెడికల్ బోర్డ్ గాంధేయ మార్గంలో పోరాడి సాధించుకున్న హెచ్ఎంఎస్, టిఆర్ఎస్ సంయుక్త విజయం అని ఆనందం వ్యక్తం చేసిన మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ యూనియన్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత.ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ సింగరేణి మెడికల్ నిర్వహించకుండా నెలల తరబడి కార్మికులకు అన్యాయం చేసుకుంటూ వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం హెచ్ఎంఎస్, టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,రియాజ్ అహ్మద్ కలిసి బాయి బాట కార్యక్రమం కార్మికుల సమక్షంలో మెడికల్ బోర్డ్ నిర్వహించకుంటే ఈ నెల 20వ తేదీన హెచ్ఎంఎస్, టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరవధిక నిరహార దీక్ష చేస్తామని పిలుపునిచ్చి మాటకు కట్టుబడి 20వ తేదీన దీక్షకు సిద్ధమైన నేపథ్యంలో ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం దిగివచ్చి ఎట్టకేలకు ఈ నెల 17,18 న మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల వారసత్వ ఉద్యోగాలు కార్మికుల హక్కు అని వేలాది కార్మికులు అనారోగ్యంతో బాధపడుతూ మెడికల్ ఆన్ ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్నారని మేము ఉద్యమిస్తేనే మెడికల్ బోర్డ్ పెట్టడం కాదని,ప్రతి నెల మెడికల్ బోర్డ్ పెట్టి కార్మికుడు ఎవరిని సూచిస్తే వారికి వారసత్వ ఉద్యోగం ఇవ్వాలని,బోర్డ్ కు దరఖాస్తు చేసుకున్న



ప్రతి కార్మికుడిని ఆన్ ఫిట్ చేయాలని అన్నారు.ప్రతి నెల మెడికల్ బోర్డ్ నిర్వహించకుంటే పోరాటానికి హెచ్ఎంఎస్, టిఆర్ఎస్ సిద్ధంగా ఉంటుందని, కార్మికుల కోసం కార్మికుల హక్కుల కోసం ఎప్పుడు పోరాడుతుందని కార్మికుల వెంటే ఉంటామని గాంధేయ మార్గంలో పోరాడి హక్కులు సాధించుకుందామని శ్రీలత తెలిపారు.

జన్నారంలో కాంగ్రెస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

తెలంగాణ జర్నలిస్ట్ ప్రత్యేక సమాచారం జూలై 16, ఖానాపూర్ ఆర్సి: జన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన, పార్టీ కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువై ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని, పార్టీ కార్యాలయం కార్యకర్తలకు మార్గదర్శక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 2016--17 మైనింగ్ స్టాఫ్ ఉద్యోగుల సమావేశం

ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని గుర్తింపు సంఘం నాయకుల హామీ

శ్రీరాంపూర్, జులై 16, సింగరేణి ప్రతినిధి, తెలంగాణ జర్నలిస్ట్ ప్రత్యేక సమాచారం : 2016-17 బ్యాచ్ మైనింగ్ స్టాఫ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని గుర్తింపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. శ్రీరాంపూర్ బ్రాంచి కార్యాలయం నర్సయ్య భవన్లో 2016-17బ్యాచ్ మైనింగ్ స్టాఫ్ ఉద్యోగుల సమావేశంలో వారు మాట్లాడుతూ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ప్రమోషన్ పాలసీ, క్యాడర్ స్కీమ్ అమలులో ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని హామీనిచ్చారు. ఉద్యోగులు తమ సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకురాగా పూర్తి సహకారం అందిస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు ఎస్కే భాజీ సైదా, ముస్కె సమ్మయ్య, మైనింగ్ స్టాఫ్ రీజియన్ సెక్రటరీ వంగరి రాజేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



Edited, Published and owned by KALAVALA SRINIVAS, Published at : H.NO. 38-31, MALLIKARJUN NAGAR, RAMAKRISHNAPUR, VTC: MANDAMARRI, MANCHERIAL, TELANGANA - 504301 .Printed at ETCHERLA GOPALA SWAMY Address 8- : PRIME5NEWS PRINTERS Printing Press (Name & Address) Printer 9-181, YEGUVA KANDRA STREET, PATHAPATNAM, SRIKAKULAM, ANDHRA PRADESH - 532213.. PRGI Registration No : TGBIL/26/A5034 Editor : KALAVALA SRINIVAS , CELL 73868 76834